సాక్షి
ఏలూరు
మంగళవారం । 25 । మార్చి । 2025



స్వర్ణమయానికి రూ.2.50 లక్షలు

ద్వారకాతిరుమల: శ్రీవారి విమానగోపుర స్వర్ణ మయ పథకానికి విజయవాడకు చెందిన ఎన్.నర సింహారావు కుటుంబం సోమవారం రూ.2.50 లక్షలు విరాళంగా అందజేసింది.



కళ తప్పిన కొల్లేరు

కొల్లేరు నీరు లేక ఎండమావులను తలపి స్తోంది. నిండు కుండలా ఉండే కొల్లేరులో కనుచూపు మేర నీటి జాడ లేదు. దీంతో పక్షులు అల్లాడుతున్నాయి. 8లో

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ మంగళవారం (సాయంత్రం)	సహరి బుధవారం (ఉదయం)
ఏలూరు	6.25	4.43
జంగారెడ్డిగూడెం	6.20	4.39
నూజివీడు	6.34	4.54

నిరసనల హోరు

పండించిన పంటకు మద్దతు ధర కోసం కోకో రైతులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఎంపికలో అన్యాయాన్ని నిరసిస్తూ బాధితులు, స్మార్ట్ మీటర్ల బిగింపుతో తమ బతుకులు రోడ్డున పడతాయని ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం చూపాలంటూ విద్యుత్ మీటర్ రీడర్లు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నాలతో హోరెత్తించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్య మిత్రలు విధులు బహిష్కరించారు. కూటమి ప్రభుత్వం తమ హామీలు నిలబెట్టుకోవాలని, తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

–ఏలూరు (టూటౌన్)/ఏలూరు టౌన్/జంగారెడ్డిగూడెం



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న పోలవరం నిర్వాసితులు

- రైతులు, ఉద్యోగులు, నిర్వాసితుల ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్
- కోకోకు మద్దతు ధర కోసం నినదించిన రైతులు
- పోలవరం నిర్వాసితులకు అన్యాయాన్ని సహించం: బాధితులు
- రోడ్డెక్కిన విద్యుత్ మీటర్ రీడర్స్
- విధులు బహిష్కరించి ఆరోగ్య మిత్రల నిరసన

అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం కోకో గింజలకు ధర ఇవ్వాలని, కోకో రైతులకు ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింప చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ విశ్వేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ, కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ...కనీసం కిలో గింజలకు రూ.900 ఇస్తేనే కోకో రైతులకు గిట్టుబాటు అవుతుందన్నారు. నాణ్యమైన గింజలకు కూడా తగిన ధర చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అన్ సీజన్ కోకో గింజలను కంపెనీలు కొనుగోలు చేయడం లేదని రైతుల వద్ద నిల్వ ఉండిపోవడంతో ఏం చేయాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న రైతులు తీవ్ర నష్టాలకు గురై అప్పులు పాలవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యత్యాసపు ధరను ప్రభుత్వం కోకో రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.



జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కోకో రైతులు

కోకో రైతులను ఆదుకోవాలి

మార్కెట్ ధరకు అనుగుణంగా కోకో గింజలు కొనుగోలు చేయాలంటూ కోకో రైతుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద సోమవారం కోకో రైతులు ధర్నా నిర్వహించారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో కోకో గింజలకు రూ.900 వరకు ధర ఉందని.. కంపెనీలు ఆ ధర చెల్లించకుండా, గ్రేడింగ్ విధానం తీసుకొచ్చాయన్నారు. పాత, కొత్త గింజల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. సిండికేట్‌గా మారి రూ.500 నుంచి రూ. 650కు మించి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. సరైన ధర రాకపోవడంతో రైతుల వద్దే కోకో గింజలు ఉండిపోయాని, ఇలానే కొనసాగితే గింజల నాణ్యత తగ్గి రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కంపెనీల సిండికేట్‌ను అడ్డుకుని, ధరల స్థిరీకరణ నిధి పథకం ఏర్పాటు చేయాలన్నారు.

స్మార్ట్ మీటర్లతో ఉపాధికి గండి

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుతో విద్యుత్ మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోతారని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, విద్యుత్తు మీటర్ రీడర్స్ యూనియన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి కే మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద మీటర్ రీడర్స్ ధర్నా చేశారు. ఈ సందర్భంగా డాంగే, మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి కోల్పోతున్న విద్యుత్ మీటర్ రీడర్స్‌కు విద్యుత్ సంస్థలోనే అర్హతలను బట్టి ఉపాధి కల్పించాలన్నారు. 2024లో చేసుకున్న ఒప్పందానికి సంబంధించిన హామీలు అమలు చేయాలని కోరారు. రీడర్స్‌కు సంబంధించి ప్రతి నెల చెల్లించే వేతనాలు ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేసి చెల్లించాలని డిమాండ్ చేశారు.



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్‌ఓకు వినతి పత్రం అందిస్తున్న కోకో రైతులు



ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విద్యుత్ మీటర్ రీడర్స్

నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏలూరు కలెక్టరేట్ వద్ద పోలవరం **నిర్వాసితులు ధర్నా నిర్వ**హించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు. నిర్వాసితుల **సమస్యలు పరిష్కరించా**లని, కుకునూరు, వేలేరుపాడు మండలాలను యూనిట్‌గా గుర్తించి అందరికీ పరిహారం ఇవ్వాలని, 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం ఇవ్వాలని నినాదాలు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి మాట్లాడుతూ ఒక్కో జిల్లాకు ఒక విధంగా కటాఫ్ తేదీ నిర్ణయించడం అన్యాయమన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు 2022 అక్టోబరు7ను కటాఫ్‌గా నిర్ణయించి ఏలూరు జిల్లాకు 2017గా నిర్ణయించడం అన్యాయమన్నారు. కాంటూర్‌తో సంబంధం లేకుండా పరిహారం ఇస్తామని చెప్పిన తెలుగుదేశం అధికారం చేపట్టాక మొదట తరలించే గ్రామాలకే పరిహారం చెల్లించడం దుర్మార్గమన్నారు. తాతలు, తండ్రుల పేరిట వచ్చిన పరిహారం వారి వారసులకు ఇవ్వాలని, గతంలో రూ.1.15 లక్షలు ఇచ్చిన భూములకు రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆరోగ్య మిత్రల ఆవేదన

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆరోగ్య మిత్రలు ఏలూరులోని సర్వజన ఆసుపత్రిలో సోమవారం ధర్నా చేశారు. విధులు బహిష్కరించి కొంతసేపు నిరసన ప్రదర్శన చేశారు. స్టేట్ ఆరోగ్యమిత్ర కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన ఏ.నాగబాబు, ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేడర్ విధానం అమలు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో మృతిచెందిన కుటుంబాలకు సాధారణ వ్యక్తులకు ఇస్తున్న నష్టపరిహారం దారుణమన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ లేవని, సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించకుంటే ఈ నెల 27న ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ వద్ద ఆందోళన చేపట్టేందుకు నిర్ణయించామని తెలిపారు.

న్యూస్‌రీల్

కృత్రిమ అవయవాల పంపిణీ



దివ్యాంగురాలికి కృత్రిమ అవయవాన్ని అమర్చిన దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఏలూరు దొండపాడులో ఉమా ఎడ్యుకేషనల్ – టెక్నికల్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ నిర్వహించారు. సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఫిజియోథెరపీ, ఆడియోలజీ, స్పీచ్ థెరపీ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర వివరాల కోసం 08812 –249297,7386565469లో సంప్రదించాలన్నారు.

మెగా డీఎస్సీకి ఉచిత కోచింగ్

ఏలూరు (టూటౌన్): బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ–2025 పరీక్షలకు బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఉచిత ఆన్‌లైన్ డీఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాధికారిణి ఆర్‌వి.నాగరాణి ఒక ప్రకటనలో కోరారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, టీటీసీ, బీఎడ్, కుల, ఆదాయ నివాస ధ్రువ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు స్వయంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 8686180018 నెంబరులో సంప్రదించాలన్నారు.

బాధితులకు సత్వర న్యాయం అందాలి



వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ శివకిషోర్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో ప్రజలు ఆయా సమస్యలపై పోలీస్‌స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేస్తే వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు స్వీకరించారు. ఆయా సమస్యలపై పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి వాటిని పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. సుమారు 36 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్ పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



డయాఫ్రమ్ వాల్ వద్ద పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ ధాత్రిరెడ్డి

పోలవరం రూరల్: ఈ నెల 27న పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించనున్న దృష్ట్యా ఏర్పాట్లను కలెక్టర్ కే వెట్రిసెల్వి, జేసీ పీ ధాత్రిరెడ్డి సోమవారం పరిశీలించారు. ప్రాజెక్టు ప్రాంతంలో సమావేశ హాలులో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. డయాఫ్రమ్ వాల్, ఎగువ కాపర్ డ్యామ్, గ్యాప్– 1, 2 తదితర పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. ఎస్పీ కొమ్మి ప్రతాప శివ కిషోర్ కూడా అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

అర్జీల పరిష్కారంపై శ్రద్ధ పెట్టాలి

ఏలూరు(మెట్రో): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్డీవో అచ్యుత అంబరీష్, డీఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు తదితరులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని డీఆర్‌ఓ సూచించారు. నిర్ణీత గడువులోగా అర్జీలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరాలు తదితర శాఖలకు సంబంధించి సమస్యల పరిష్కారం కోసం పలు వినతులు అందాయన్నారు.

పెదవాగు బాధితులకు న్యాయం చేయాలి

ఏలూరు (టూటౌన్) : గత ఏడాది గుమ్మడిపల్లి పెద వాగు ప్రాజెక్టుకు గండిపడటంతో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు. అనంతరం స్పందనలో వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ కార్యదర్శి ఎస్‌కె గౌస్ మాట్లాడుతూ వేలేరు పాడు, కుకునూరు మండలాల్లోని 50 గ్రామాలలో పంట భూముల్లో ఇసుక మేటలు వేసి, గండ్లు పడ్డాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. అనేక సార్లు ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. భూగర్భ జలాలు ఇంకిపోయి 50 గ్రామాలలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. అల్లూరి నగర్ పంపుహౌస్ లో ఉన్న నీటిని మోటార్లతో మేడేపల్లి, రామవరం గ్రామ పంచాయతీ గ్రామాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా, డివిజన్, మండల నాయకులు సిరికొండ రామారావు, కట్టా వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

పరిశోధన ఫలితాలు లాభసాటిగా ఉండాలి

నూజివీడు: మామిడి పరిశోధన ఫలితాలు రైతులకు లాభసాటిగా ఉండాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. నూజివీడు మామిడి పరిశోధ నస్థానం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో కిసాన్ మేళా, వర్క్‌షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ముందుగా స్టాల్స్ సందర్శించారు. అనంతరం రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలనుద్దేశించి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇటీవల నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఎంతగానో నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం మామిడికి నల్ల తామర పురుగులు ప్రధాన సమస్యగా తయారయ్యాయని మామిడి శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు తోటల్లో జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా నివారించుకోవాలి తప్ప పురుగు మందులతో నివారించలేమన్నారు. సమావేశంలో వైఎస్సార్ హార్టీకల్చర్ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే గోపాల్, అపేడా రీజనల్ హెడ్ ఆర్‌పీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మామిడిలో సస్యరక్షణ పద్ధతులకు సంబంధించిన బుక్‌లెట్ ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారథి తదితరులు

'పది' పరీక్షలకు 23,256 మంది హాజరు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షల్లో భాగంగా సోమవారం గణితం పరీక్షకు మొత్తం 23,256 మంది హాజరయ్యారు. 22,683 మంది రెగ్యులర్ విద్యార్థులకు 22,231 మంది హాజరు కాగా 452 మంది గైర్హాజరయ్యారు. ఒకసారి అనుత్తీర్ణులైన వారిలో 1260 మంది విద్యార్థులకు 1025 మంది హాజరు కాగా 235 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను జిల్లా పరిశీలకుడు 7 కేంద్రాల్లో, జిల్లా విద్యాశాఖాధికారి 7 కేంద్రాల్లో, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఒక కేంద్రంలో, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 30 కేంద్రాల్లో తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డీఈవో తెలిపారు. దూర విద్య విధానంలో నిర్వహిస్తున్న పరీక్షలో గణితం పరీక్షకు మొత్తం 611 మంది విద్యార్థులకు 531 మంది హాజరయ్యారు.

ఏపీపీఎస్సీ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష

ఏలూరు(మెట్రో): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 25 నుంచి 27 వరకు నిర్వహించే పరీక్షలు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం ఏలూరు జిల్లాలో సంబంధిత అధికారులందరితో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో పరీక్షల కోసం ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నిరాశపర్చిన పొగాకు ధర

- ప్రారంభ ధర కేజీకి రూ.290
- సరాసరి రూ.350 పైగా వస్తేనే గిట్టుబాటు

జంగారెడ్డిగూడెం: వర్జీనియా ప్రారంభ ధర రైతులను నిరాశ పర్చింది. ఎస్ఎల్ఎస్ ఏరియా పరిధిలోని 5 వేలం కేంద్రాల్లో సోమవారం కొనుగోలు ప్రారంభమైంది. ప్రారంభ ధర కేజీకి రూ.290 పలికింది. సరాసరి ధర కంటే రూ.340 పలుకుతుందని ఆశించారు. గత ఏడాది ధర దృష్ట్యా కౌలు ధరలు, ఎరువులు, రైతు కూలీల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. దీంతో రైతులకు పెట్టుబడి ఖర్చులు అధికమయ్యాయి. గత ఏడాది వర్జీనియా వేలం ప్రక్రియపై నమ్మకంతో అధిక పెట్టుబడులతో ఎక్కువ పంటను పండించారు. నిర్దేశించిన లక్ష్యం కంటే 20 మిలియన్ల కేజీల పంట అధికంగా ఉండొచ్చని అంచనా. గరిష్ట ధర 400 పైగా రావాలని, సరాసరి రూ.350కి తగ్గకుండా వస్తేనే ఈ ఏడాది రైతులు గట్టెక్కే పరిస్థితి ఉందని రైతు సంఘం నాయకులు పేర్కొంటున్నారు.



జంగారెడ్డిగూడెంలో వర్జీనియా వేలం ప్రక్రియను ప్రారంభించి పరిశీలిస్తున్న పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

సరైన ధర వచ్చేలా చూడాలి



తొలి రోజు ధర ఏ విధంగాను ఆమోదయోగ్యం కాదు. గత ఏడాది వేలం ప్రక్రియ దృష్ట్యా ఎక్కువ పెట్టుబడులు పెట్టారు. ధర మీద ఆశతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. నిర్దేశించిన దాని కంటే ఎక్కువ పండిందని అధికారులు చెబుతున్నారు. కనీసం వారు నిర్దేశించిన లక్ష్యానికైనా రూ.411 పైగా ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

– పరిమి రాంబాబు, వర్జీనియా రైతు సంఘ నాయకుడు

మంచి ధర వచ్చేలా కృషి చేస్తాం



పొగాకు బోర్డు రైతులకు మంచి రేటు వచ్చేలా కృషిచేస్తుంది. ఈ ఏడాది కూడా ఆశించిన మేరకు ధర వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. రైతులు పంటను బయటకు అమ్ముకోవద్దు. ఈ ఏడాది బ్రెజిల్, జింబాబ్వే దేశాల్లో పెద్దఎత్తున పంట పండించారు. గట్టి పోటీ ఉన్న పరిస్థితుల్లో ధర విషయంలో కొంత ఒడిదొడుకులు ఉండే అవకాశం ఉంది. గత ఏడాది వచ్చిన విధంగానే సరాసరి వచ్చేలా కృషిచేస్తాం. కర్ణాటకలో ఆక్షన్ పూర్తి కాగానే, ఇక్కడ ధర పెరిగే అవకాశం ఉంది.

– సీహెచ్ యశ్వంత్‌కుమార్, చైర్మన్ , వర్జీనియా పొగాకు బోర్డు

తీవ్ర నిరాశ కలిగించింది



తొలి రోజు రూ.290 రావడంతో రైతులు నిరాశ చెందారు. గత ఏడాది సరాసరి రూ.335 వచ్చింది. సరాసరి రూ.350 వస్తేనే పెట్టుబడులు తిరిగి వస్తాయి. 10 రోజులు చూస్తాం . ఇలాగే కొనసాగితే ప్రతిఘటిస్తాం. సరాసరి రూ.350 వచ్చేలా కంపెనీలు, బోర్డు, ప్రభుత్వం కృషి చేయాలి. జంగారెడ్డిగూడెం –1, –2 బోర్డులతో పోల్చితే మిగిలిన చోట్ల పంట తక్కువ. దీంతో ఆఖరిగా నిలిచిన జంగారెడ్డిగూడెం –1, –2 బోర్డులలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఐదు బోర్డులను సమానం చేసి వేలం నిర్వహించాలి.

– వామిశెట్టి హరిబాబు, వర్జీనియా రైతు సంఘ నాయకుడు

ధాన్యం కొనుగోలులో సమన్వయంతో పనిచేయాలి



జేసీ పి.ధాత్రిరెడ్డి

ఏలూరు(మెట్రో): జిల్లాలో 2024–25 రబీ ధాన్యం కొనుగోలుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అన్నారు. కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో రబీ ధాన్యం సేకరణపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి అధ్యక్షతన జిల్లా సేకరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రబీ పంటకు సంబంధించి 98 శాతం ఈకేవైసీ పూర్తయిందన్నారు. జిల్లాలో 3,97,807 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేశామని, 2,,25,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా గోనె సంచులను రైస్ మిల్లర్లు ముందస్తుగానే పరిశీలించి నిర్దేశించిన గోడౌన్లలో ఉంచాలన్నారు. వాహనాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, ఆర్డీవోలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి.రమణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వి.శ్రీలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా తదితరులు పాల్గొన్నారు .

చిన్నంపేటలో పులి సంచారం?



చిన్నంపేట తోటలో పులి పాదముద్రలు

చాట్రాయి: మండలంలోని చిన్నంపేట గ్రామంలోని ఓ తోటలో పులి సంచరించినట్లు పాదముద్రలు ఉన్నాయని తోట యజమాని చెప్పడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సోమవారం ఉదయం పులి పాదముద్రలు ఉన్నట్లు రైతు గ్రామంలోని కొందరికి చెప్పడంతో ప్రజలు, కూలీలు ఆ తోటతో పాటు, సమీపంలోని తోటల వైపు వెళ్లడానికి భయపడ్డారు. దీంతో ఆ ప్రాంతంలో తోట పనులు నిలిచిపోయాయి.

క్లుప్తంగా

30న శ్రీవారి క్షేత్రంలో ఉగాది వేడుకలు



ఉగాది ఉత్సవానికి ముస్తాబవుతున్న మండపం

ద్వారకాతిరుమల: నూతన సంవత్సరాది పర్వదినానికి శ్రీవారి క్షేత్రం ముస్తాబవుతోంది. ఈ ఏడాది ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా సోమవారం స్థానిక ఉగాది మండపానికి రంగులు వేసే పనులను ప్రారంభించారు. అలాగే మండప పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తున్నారు. ఈనెల 30న విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఉభయ దేవేరులతో శ్రీవారు ఆలయం నుంచి వెండి శేష వాహనంపై ఊరేగింపుగా మండపం వద్దకు వెళ్తారు. అక్కడ మండపంలో ఏర్పాటు చేసిన సింహాసనంపై కొలువై భక్తులకు దర్శనమిస్తారు. అనంతరం అర్చకులు, పండితులు పంచాంగ శ్రవణము జరుపుతారు. ఆ తరువాత పండిత సత్కారం, తీర్థప్రసాద వినియోగం జరుగుతుందని, భక్తులు ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆలయ ఈఓ సత్యన్నారాయణ మూర్తి కోరారు.

పసల కృష్ణభారతి యువతకు ఆదర్శనీయం



మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : గాంధేయ వాది, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు పసల కృష్ణ భారతి నేటి యువతరానికి ఆదర్శనీయమని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. కృష్ణ భారతి మృతిపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మిల రెండో కుమార్తె కృష్ణభారతి తల్లిదండ్రుల అడుగుజాడల్లో పయనించి స్వాతంత్ర్య సమర యోధురాలిగా నిలిచారని అన్నారు. ఆమె వృద్ధాశ్రమాలను స్థాపించి నిరాశ్రయులైన వృద్ధులకు తోడుగా నిలిచి సేవా తత్పరత కలిగిన మహిళగా ప్రసిద్ధి పొందారని మాజీ మంత్రి కొట్టు తెలిపారు. ఆమె కుటుంబం తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన వారు కావడం మనందరికీ గర్వకారణమన్నారు. కృష్ణభారతి కుటుంబంతో తమకు బంధుత్వం ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కృష్ణ భారతి పోషించిన కీలక పాత్రను తెలుసుకుని ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వయంగా ఆమె పాదాలకు నమస్కరించడం ఆమె ఔన్నత్యానికి నిదర్శనమన్నారు. కృష్ణభారతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కళ తప్పిన కొల్లేరు



ఎప్పుడూ నీటిలో ఉండే పక్షి ఇలా

ఆసియా ఖండంలోనే అతి పెద్ద మంచినీటి సరస్సు అయిన కొల్లేరు నీరు లేక ఎండమావులను తలపిస్తోంది. ఎప్పుడూ నిండు కుండలా ఉండే కొల్లేరులో కనుచూపు మేర నీటి జాడ లేదు. సరస్సులో ఈత కొట్టే పక్షులు నీటి కోసం అల్లాడుతున్నాయి. నీరు ఉంటే సహజసిద్ధంగా చేపలను వేటాడి పొట్ట నింపుకునే పక్షులు ఆకలితో దిక్కులు చూస్తున్నాయి. అనధికారిక చేపల చెరువులు నీరు నింపుకోవడంతో కొల్లేరుకు ఈ దుస్థితి పట్టిందని కొల్లేరు వాసులు చెబుతున్నారు. మార్చిలోనే ఈ పరిస్థితి ఉంటే ముందుముందు ఎలా ఉంటుందోనని కొల్లేరు వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్/ఏలూరు



నీళ్లు లేక అల్లాడుతున్న పక్షులు



నీరు లేక ఎడారి తలపిస్తున్న కొల్లేరు



నీటిలో ఉండే మావి ఇలా



ఆ కాస్త నీటిలోనే సేద తీరుతూ..

హత్యకు దారితీసిన వివాహేతర సంబంధం

- బోసుబాబు హత్యకేసును ఛేదించిన పోలీసులు
- కేసుకు సంబంధించి ఇద్దరి అరెస్ట్



బోసు హత్యకేసులో నిందితుడిని అరెస్ట్ చేసి కేసు వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం తాటాకులగూడెంలో సంచలనం రేకెత్తించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త గంధం బోసుబాబు హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ హత్యకు ఎటువంటి రాజకీయ సంబంధం లేదని, వివాహేతర సంబంధం కారణంగానే హత్య జరిగినట్లు పోలీసులు తేల్చారు. బోసుబాబు భార్య శాంతికుమారి తనకు మేనమామ వరుసైన సొంగా గోపాలరావుతో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. ఈ కేసుకు సంబంధించి జీలుగుమిల్లి సీఐ బి. వెంకటేశ్వరరావు, ఎస్సై నవీన్‌కుమార్ సోమవారం విలేకరులకు వివరాలను వెల్లడించారు.

భర్త పెట్టే బాధలు భరించలేక

గంధం బోసుబాబు భార్య శాంతికుమారి, తన మేనమామ వరుసైన గోపాలరావు వివాహానికి ముందే ప్రేమించుకుని పెళ్లి చేసుకోవాలనుకున్నారు. అయితే ఇరువురి పెద్దలు అంగీకరించకపోవడంతో వీరిద్దరూ వేర్వేరు వివాహాలు చేసుకున్నారు. వివాహమైన అనంతరం శాంతికుమారి తన భర్తకు తెలియకుండా గోపాలరావుతో వివాహేతర సంబంధం కొనసాగించింది. బోసు ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా చేసే సమయంలో వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకుని శాంతికుమారిని మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. ఎన్నికల సమయంలో బెట్టింగ్‌లు కట్టి డబ్బులు పోగొట్టుకుని అప్పులపాలయ్యాడు. అంతేకాకుండా భార్య శాంతికుమారి వద్ద ఉన్న డబ్బులు కూడా బలవంతంగా తీసుకున్నాడు. తరచూ తనను హింసించడంతో భర్త బోసుబాబు అడ్డు తొలగించాలని శాంతికుమారి, గోపాలరావు నిర్ణయించుకున్నారు. సమయం కోసం ఎదురు చూస్తుండగా జగదాంబ అమ్మవారి తిరునాళ్లలో జరిగిన అవకతవకలపై పత్రికలో వచ్చిన కథనాలను ఆమె భర్త బోసు వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసిన విషయమై అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు బోసును ఫోన్‌లో బెదిరించిన కాల్ రికార్డ్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సమయంలో తన భర్త బోసుబాబును ఏం చేసినా అది చిర్రి వెంకటేశ్వరరావు మీదకు వెళ్తుందనే ఉద్దేశంతో ఈ నెల 17వ తేదీ శాంతికుమారి గోపాలరావును రాత్రి ఇంటికి రమ్మని మెసేజ్ పెట్టింది. తర్వాత బోసు, పిల్లలు ఇంటి పోర్షన్ బయట వరండాలో పడుకుని పూర్తిగా నిద్రలోకి వెళ్లిన తర్వాత శాంతికుమారి సాయంతో గోపాలరావు తనతోపాటు తెచ్చుకున్న ఇనుపరాడ్డుతో బోసు తలపై కుడి వైపున ఇనుపరాడ్డుతో బలంగా కొట్టాడు. తర్వాత అక్కడి నుంచి గోపాలరావు ఆ రాడ్డుతో పారిపోయాడు. ఈ ఘటనపై ఈనెల 18వ తేదీన తమకు అందిన ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేయగా భర్త బోసు పెట్టే బాధలు భరించలేకే శాంతికుమారి, గోపాలరావు వివాహేతర సంబంధం కొనసాగించేందుకు ఈ హత్య చేసినట్లు ముద్దాయిలిద్దరూ అంగీకరించారని సీఐ తెలిపారు. అలాగే హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్డును, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కాగా ఈ కేసు దర్యాప్తుకు సహకరించిన కై కలూరు రూరల్ సీఐ, పోలవరం, గణపవరం సీఐలు, చాట్రాయి, ముదినేపల్లి, కొయ్యలగూడెం ఎస్సైలు, సర్కిల్ సిబ్బందిని ఎస్పీ అభినందించినట్లు తెలిపారు.

మద్యం దుకాణంపై దాడి కేసులో నలుగురికి జైలు

ఏలూరు టౌన్: ధర్మాజీగూడెం శివారులోని ప్రభుత్వ మద్యం దుకాణంపై 2022 అక్టోబర్ 20వ తేదీన దౌర్జన్యానికి పాల్పడి వాచ్‌మెన్‌పై దాడి, నిర్బంధం, మద్యం బాటిళ్లు చోరీ చేసిన కేసులో నలుగురు ముద్దాయిలకు నాలుగేళ్ల జైలు శిక్ష విధిస్తూ ఏలూరు జిల్లా ఐదవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి రాజేశ్వరి తీర్పు చెప్పారు. ఈ కేసులో నిందితులైన పెదపాడు మండలం అప్పనవీడుకు చెందిన బోయిన శ్రీసూర్య, తాళ్ళమూడికి చెందిన తమ్మిశెట్టి గోపి, కోట శ్యామ్‌కుమార్, కంభం అరవింద్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.1500 నగదు జరిమానా విధించారు. జరిమానా చెల్లించకుంటే మరో ఏడాది జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీ రామాంజనేయులు వాదనలు వినిపించారు. ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్న, కానిస్టేబుల్ రవి, కోర్టు మానిటరింగ్ హెడ్ కానిస్టేబుల్ కేఎస్ఎన్ మూర్తి, మానిటరింగ్ సెల్ సీఐ ఎం.సుబ్బారావు, ఏఎస్సై రుక్మాంగధరరావు విచారణకు సహకరించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల, ఏలూరు జిల్లా-534426. ఫోన్: 08829 - 271427, 9948698999

Website: www.dwarakatirumala.org, e-mail: eodw-eodtiru-ap

NIT No.EE/11/2024-25, Dt. 24/03/2025

1) శ్రీ స్వామి వారి ... 3 & 4 ... Stainless Steel sitting ... రూ.32,34,341/-, 2) ... రూ.7,80,000/-, 3) శ్రీ స్వామి వారి ... 2025 ... రూ.8,94,400/-, 4) శ్రీ స్వామి వారికి ... Package, Ductable AHU & Cold Storage Units ... Men & Materials లో 2025-26 సంవత్సరము పాటు నిర్వహణ (AMC) ... రూ.3,21,750/-, 5) ... Ductable Air Conditioning Units ... Men & Materials లో 2025-26 ... (AMC) ... రూ.2,90,400/-, 6) శ్రీ స్వామి వారి దేవస్థానము, ... 2025-26 ... రూ.24,45,348/- 7) Electrical Materials at Q Complex, 8) FWS Materials, 9) Computer & Accessories, 10) Fire Safety Materials, 11) Hardware Materials, 12) Pesticides, Fertilizers & Gardening Tools 2025-26 సంవత్సరమునకు సప్లై చేయుటకు ...

❖ టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేది & సమయం: 08-04-2025, సా॥ 04-00 గంటల వరకు.

For Further details please visit e-procurement market place at www.apeprocurement.gov.in.

శ్రీ యస్.వి. సుధాకరరావు | సం/- యన్.వి.యస్.యస్. మూర్తి

కార్యనిర్వహణాధికారి

ఆ పార్టీలను మట్టిలో కలిపేస్తాం

ఎస్సీ వర్గీకరణపై పీవీ రావు మాల మహానాడు ధ్వజం



అనిల్‌కు నియామకపత్రం అందజేస్తున్న గుమ్మాపు

యలమంచిలి: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను మనుగడ లేకుండా మట్టిలో కలుపుతామని పీవీ రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాదరావు హెచ్చరించారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం యలమంచిలిలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ముందుగా బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మాపు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు మాలలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ జరగదని తెలిసి కూడా రాజ్యాంగ విరుద్ధమైన పనులకు మద్దతు ఇవ్వడమంటే, కేవలం ఓటు బ్యాంకు రాజకీయ పరమైన కుట్ర అని ఆరోపించారు. రాష్ట్రంలో అన్నదమ్ములుగా కలిసి ఉన్న మాల, మాదిగలను విడగొట్టాలని 1997-98లో నారా చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. అప్పుడు మాలల పంతం చంద్రబాబు అంతం అనే నినాదంతో ఆ రోజు అధికారం కోల్పోవటం జరిగిందన్నారు. ఆ సంఘటన మర్చిపోయి మళ్లీ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను తెరపైకి తెచ్చి కేవలం మాలలను కించపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. పూర్తిగా అవాస్తవంతో కూడిన రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను రద్దు చేసి, సుప్రీంకోర్టు న్యాయమూర్తితో త్రిసభ్య కమిటీ వేసి విచారణ చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణను నిలిపివేసి ప్రస్తుతం పెరిగిన జనాభా నిష్పత్తి ప్రకారం 15 శాతం ఉన్న రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమాన్ని బలోపేతం చేసే దిశగా యలమంచిలి మండల యూత్ విభాగం అధ్యక్షుడుగా జల్లి అనిల్‌ను నియమించి నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పితాని పుష్పరాజ్, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ కార్యదర్శి బండి సుందరరామూర్తి, నియోజకవర్గ కన్వీనర్ బుంగా జయరాజ్, ఎస్సీ ఉద్యోగుల సంఘం మండల నాయకులు ముడకల గోపాలరావు, బొంద బుజ్జిబాబు, కప్పల బన్నీ, సోడగిరి ప్రదీప్, జల్లి విజయరాజు, రాపాక సుధీర్, తోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

PALACOLE MUNICIPALITY

INVITATION FOR EXPRESSION OF INTEREST(EOI) TENDERS

Roc.No.170/2025/E1 Dated: 24-03-2025

The Palacole Municipality would like to calling of Expression of Interest tender for Qualifying Agencies or Registered Contractors for **"Maintenance of Greenery, Sanitation and 24-hours watch at Sri Nara Chandrababu Naidu Udhyanavanam (Ramagundam Park), Dr.A.P.J Abdul Kalam Health Park (Sambhuni Cheruvu) and Kailasavanam(Hindu Burial Ground)"**. The period of Operation & Maintenance from April-2025 to March-2026 from the receipt of work order. The last date for submission of EOI is 01-04-2025.

The tenderer, who is participated in the tenders should paid non-refundable deposit of Rs.10,000/- and schedule cost of Rs.1,000/- through two demand drafts separately in favour of Municipal Commissioner, Palacole. The two demand drafts must have enclosed with tender schedules while filling of tenders.

For further details, contact the Assistant Executive Engineer, Palacole Municipality during working hours or over Phone No. 88850 41560.

Sd/-B Vijaya Saradhi,
Commissioner,
Palacole Municipality.

WANTED

జంగారెడ్డిగూడెంలో శ్రీరామచంద్ర (గ్రూపు) సంస్థలలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, డైరీ ఫార్మ్ సూపర్ వైజర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్, పాలు తీసేవారు & అమ్మేవారు కావలెను.

ఇంటర్వ్యూలు : 21-03-2025 నుండి 31-03-2025 వరకు
01-04-2025 నుండి 30-04-2025 వరకు

సమయం: ఉ॥ 10 AM to 1PM

శ్రీ రామచంద్ర MACC LTD

శివ హాస్పటల్ ప్రక్కన, RTC కాంప్లెక్స్ ఎదురుగా
ఏలూరు రోడ్, జంగారెడ్డిగూడెం
93903 57999, 8328137851, 9963194289

సాహసమే ఊపిరిగా..





విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడుతున్న ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు (ఫైల్)

దెందులూరు: వారి సాహసం ఎంతో మందికి ఊపిరి పోస్తుంది. ఆపదల్లో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణం పోస్తుంది. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వరదలు, తుపానుల్లో చిక్కుకున్న వారిని కాపాడి రియల్ హీరోలుగా నిలుస్తున్నారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రియాక్షన్ ఫోర్స్ (ఏపీఎస్‌డీఆర్‌ఎఫ్) బృందాలు. రాష్ట్రంలో 2016 మార్చి 24న ఈ సంస్థ ఏర్పడి తొమ్మిదేళ్లు పూర్తిచేసుకుంది. మెరికలు లాంటి శిక్షణ పొందిన పోలీసులు ఎంతోమందిని రక్షించి ప్రశంసలందుకుంటున్నారు.

324 మంది ప్రాణాలు నిలిపారు

జిల్లాలో 9 ఏళ్లలో సంభవించిన విపత్తుల్లో అతిపెద్ద విపత్తు బుడమేరు వరదలు. ఏలూరు జిల్లా నూజివీడు సమీపంలో బుడమేరు వరదల్లో ఇన్‌స్పెక్టర జనరల్ అసిస్టెంట్ కమాండెంట్ రాజకుమారి నాయకత్వంలో 37 బోట్లతో, 12 బృందాలు, 21 ప్రాంతాల్లో రెస్క్యూ చేశారు. జిల్లాలో 9 ఏళ్లలో ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సాహసోపేత రెస్క్యూల ద్వారా 324 మందిని కాపాడారు. 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 5 వేల మందికి ఆహారం, తాగునీరు అందించారు. వివిధ రకాల 54 జంతువులను రక్షించారు. వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన 42 మృతదేహాలను వెలికి తీశారు.

విపత్తుల్లో బృందాల సేవలు కీలకం



విపత్తుల సమయంలో బృందాల సేవలు స్ఫూర్తిదాయకం. సమిష్టి కృషితో విపత్తుల సమయంలో నష్ట ప్రభావాన్ని తగ్గించారు. ప్రాణాలను కాపాడటం, సురక్షిత ప్రాంతాలకు తరలించడం, ఆహారం అందించడం, మృతదేహాల వెలికితీత వంటి సేవలతో ఏపీఎస్‌డీఆర్‌ఎఫ్ కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా ఇనుమడింప చేశారు.

– రాజకుమారి ఇన్‌స్పెక్టర్ జనరల్, ఏపీ ఎస్‌డీఆర్‌ఎఫ్

యువతకు స్ఫూర్తి



యుద్ధభూమిలో సైనికులు, వరదలు తుపానులలో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు విధి నిర్వహణ యువతకు స్ఫూర్తిదాయకం. చరిత్ర ఉన్నంత కాలం వారి ధైర్యం, సేవ, అంకితభావం కీర్తింపబడుతూనే ఉంటాయి.

– డాక్టర్ తానేటి వనిత, రాష్ట్ర మాజీ హోం మంత్రి

PALACOLE MUNICIPALITY

INVITATION FOR EXPRESSION OF INTEREST(EOI) TO APPOINT 3rd PARTY QUALITY ASSURANCE AGENCY

Roc.No.169/2025/E1 Dated:24-03-2025

The Palacole Municipality would like to appoint 3rd Party Quality Control Agency to conduct Quality Tests for all the works executed by the Municipality in the entire Town for the year 2025-26 (April-2025 to March-2026). In this connection the Palacole Municipality **Invites Expression of Interest (EOI)** from reputed Consultants having **NABLA** certified Laborites / Engineering Colleges who are having experience and equipment for giving quality test reports for all nature of works. The last date for submission of EOI is 01-04-2025. Interested Agencies who are having financial capability and technical competency to perform this assignment can obtain the details and the request for proposal (RFP).

ELIGIBILITY CONDITIONS: 1). The bidding firm shall have valid registration with the State Governments / Central Government/PSU's with appropriate authority and bidder shall produce the valid certificate. 2). Consultancy firms should be in existence at least for the last 5(Five) years in the field of Consultancy for Engineering Works i.e., Quality assurance and control fields. 3). The Consultant firms should have experience of Third Party Quality Control services or Project management Consultancy (PMC) for Engineering works for a minimum period of 5 (Five) years out of which at least two years in State/Central Govt. Sectors and three years private sectors during the preceding 5 years. 4). The bidder shall have own Engineering testing laboratory at Andhra Pradesh which shall be accredited by National Accreditation Board for Testing and Calibration Laboratories (NABL). The laboratory shall have accreditations for all major important tests (Steel & Cement (Mechanical and Chemical), and Construction water compulsory) which affect the quality of item of work. 5). The consultant shall submit list of lab equipment's having with them. 6). The consultant shall submit list of technical persons employed on the work with their qualifications and experience. 7). The consultant must produce PAN and latest Income Tax Returns Acknowledgement. 8). The tender must produce GST Registration to participate in tender. 9). The bidder should have turnover of at least INR 100.00 lakhs for every last 03 financial years. The Tenders should submit audited balance sheet duly Certified by the charted Accountant. 10). Consortium/ Joint Ventures tenders will be duly rejected without prior notice.

The Tenderer, who is participated in the tenders should paid non-refundable deposit of Rs.10,000/- and schedule cost of Rs.1,000/- through two demand drafts separately in favour of Municipal Commissioner, Palacole. The two demand drafts must have enclosed with tender schedules while filling of tenders.

For further details, contact the Assistant Executive Engineer, Palacole Municipality during working hours or over Phone No. 88850 41560.

Sd/-B Vijaya Saradhi,
Commissioner,
Palacole Municipality.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2612]

Wanted

■ భీమవరంలోని ప్రముఖ ఆక్వా కంపెనీ నందు పని చేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. సంప్రదించండి: 98258 15479. [NA-6864]

■ రాజమండ్రి ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. S : 12,000/-, 10th, 50 below, Room, Food free, ఒంటరి వారికి అవకాశం. ✆ 88014 97437, 92472 71222 [B-962]

■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీ: 20K. Ph : 8977639663, 8977639662 [HA-1904]

■ బెడ్ మీద ఉన్న పేషెంట్‌ను చూసుకొనుటకు 40-50 సం॥ల మహిళ కావలెను. మంచి జీతం భోజనం, వసతి కలదు. Ph: 7702108471, 9440734701 [HA-34163]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంట వారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు, ఫ్రీరూం+భోజనం. HYD. 7995365999 [HA-00186]

■ Reputed school in bhimavaram Wanted qualified and Experienced Maths & English teacher for high school classes. Salary 20000/- to 25000/- Cont. 9581636687 [SCA25002284]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎండల నుంచి కార్మికుల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

ఏలూరు (టూటౌన్): అధిక ఉష్ణోగ్రతల నుంచి కార్మికుల రక్షణకు యాజమాన్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉప కార్మిక కమిషనర్ పి.శ్రీనివాస్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమిషనరు, విజయవాడ వారు ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం కార్మిక శాఖ కార్యాలయంలో హీట్ వేవ్స్‌పై సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల నుంచి కార్మికుల రక్షణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్మికులకు పని సమయంలో చల్లటి తాగునీరు, మజ్జిగ అందుబాటులో ఉంచాలన్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కార్మికులు/ఉద్యోగుల పని గంటలను రీ-షెడ్యూలింగ్ చేయాలన్నారు. ఓఆర్‌ఎస్ ఐవి ద్రవా లు వంటి అత్యవసర మందులు, ప్రథమ చికిత్స కిట్లు పని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. గది ఉష్ణోగ్రతను తగ్గించడానికి నీరు తాగడం, విండో షేడ్స్ ఉపయోగించడం, ఫ్యానింగ్, క్రాస్ వెంటిలేషన్ వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ డాంగే, ఆర్‌కే డబ్ల్యూసి రత్నబాబు, షేక్ షరీఫ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి డీఎన్‌విడి ప్రసాద్, ఉపాధ్యక్షుడు బి.సోమయ్య, మదర్ థెరిస్సా బిల్డింగ్ వర్కర్స్, ఐఎఫ్‌టీయూ, ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, దుకాణాలు, సంస్థల యాజమాన్య ప్రతినిధులు హాజరయ్యారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ ఆత్మీయులకు ఒక మధుర జ్ఞాపకాన్ని అందివ్వండి.

నేషనల్ హైవే ప్రక్కన, తణుకు రోడ్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.

ఫోన్ : 99122 20558

15%

ఏలూరు	90102 23729	తాడేపల్లిగూడెం	90102 23729	భీమవరం	90102 23729
దెందులూరు	79955 66352	ఉంగుటూరు	79955 66351	ఉండి	90108 51166
జంగారెడ్డిగూడెం	90102 23729	గోపాలపురం	90100 68395	[illegible]	95055 07552
చింతలపూడి	70754 60815	తణుకు	90102 23729	ఆచంట	90102 23729
పోలవరం	70754 60815	నిడదవోలు	90100 51493	నరసాపురం	95055 07552
				కొవ్వూరు	90100 51493